# రాజీవ్ విద్యామిషన్, ఆంధ్రప్రదేశ్
# తెలుగు - మదింపు పత్రం తయారీకి సూచనలు

- ❖ తరగతి వారీగా విద్యాప్రమాణాల వారీగా ఇవ్వవలసిన భారత్వాన్ని పట్టికలో సూచించనైనది.
- ❖ దీని ఆధారంగా ప్రశ్నాపత్రాలు (యూనిట్ / సమ్మేటివ్)కి తయారు చేయనైనది.
- ❖ ఇది కేవలం మాదిరి ప్రశ్నపత్రం మాత్రమే.
- ❖ క్షేత్ర స్థాయిలో ఉపాధ్యాయులు తమ బోధనాభ్యసన అనుభవాలు జోడించి పిల్లల స్థాయిని దృష్టిలో ఉంచుకొని ప్రశ్నపత్రాల రూపకల్పన జరగాలి.
- ❖ ప్రశ్నపత్రము తయారు చేయడానికి ముందుగా విద్యాప్రమాణాల ఆధారంగా పరీక్షాంశాలను తయారు చేసుకోవాలి.
- ❖ మౌఖిక, రాత పరీక్షలను తరగతి స్థాయిని అనుసరించి భారత్వం (Weight tage) ఇవ్వ నైనది.
- ❖ విద్యాప్రమాణాలు పరీక్షా పత్రంలో నేరుగా సూచించకుండా ‘‘రోమన్’’ అంకెల ద్వారా వరుసగా సూచించనైనది.

## 1, 2 తరగతులు

I. వినడం - ఆలోచించి మాట్లాడడం
II. ధారాళంగా చదవడం - అవగాహనతో చెప్పడం.
III.రాయడం - ఉక్తలేఖనం
IV. సృజనాత్మక వ్యక్తీకరణ

## 3 నుంచి 8వ తరగతులకు

I. వినడం ఆలోచించి మాట్లాడడం.
II.చదవడం - అర్థం చేసుకొని చెప్పడం.
III.రాయడం
IV .పదజాలం
V. సృజనాత్మకత
VI. ప్రశంస / ప్రాజెక్టు
VII. భాషాంశాలు

❖ పిల్లలు సాధించిన విద్యాప్రమాణాలను బట్టి వారి ప్రగతి A+, A, B+, B, C గ్రేడులుగా విభజించి నిర్ధారించాలి.

- ❖ తెలుగులో ఎన్ని విద్యాప్రమాణాలుంటే ప్రశ్నపత్రంలో అన్ని విభాగాలుండాలి.
- ❖ ప్రతి విభాగములో "3" లేదా "5" లేదా "9" ప్రశ్నలున్నాయి.
- ❖ పిల్లలు రాసిన సమాధానములను విశ్లేషించి A+, A, B+, B, C గ్రేడులు ఇవ్వాలి.
- ❖ ఒక విభాగములో ఇచ్చిన 3/5/9 ప్రశ్నలు ప్రతి ప్రశ్నకు రాసిన సమాధానాన్ని పరిశీలించు గ్రేడు ఇవ్వాలి.
- ❖ ఏడు విద్యాప్రమాణాలలో విద్యార్థికి వచ్చిన గ్రేడుల ఆధారంగా ఆ సబ్జెక్టుకు గ్రేడును నిర్ధారించాలి.
- ❖ గ్రేడు ఇచ్చేటప్పుడు మౌఖికంగా పరిశీలన, నమోదు ప్రదర్శనలు, పిల్లలు ప్రవర్తించే విధానము జట్టులో పరిగణనకు తీసుకోవాలి.
- ❖ మౌఖిక పరీక్షను విధిగా నిర్వహించాలి. తరగతిలో విద్యార్థుల సంఖ్యను దృష్టిలో ఉంచుకొని, రాత పరీక్షకు ముందుగానీ, తరువాత గానీ నిర్వహించుకోవచ్చు. రాత పరీక్ష తరువాత నిర్వహించాలంటే దానికి తగిన సమయాన్ని దృష్టిలో ఉంచుకొని పూర్తి చేయాలి.
- ❖ ఉపాధ్యాయులు ప్రశ్న పత్రాలలో అవసరమైన చోట చిత్రాలను గీసి లేదా చిత్రాలను చూపించి కృత్యాలు నిర్వహించవలెను.

# జవాబు పత్రాల మూల్యాంకనం గ్రేడింగ్

జవాబు పత్రాలను ఉపాధ్యాయులు 5 Point Scale ప్రకారం మూల్యాంకనం చేయాలి. ఉపాధ్యాయులు ప్రతి విద్యా ప్రమాణంలోని ప్రశ్నలకు A+ / A/B+/B/C గ్రేడులను ఇవ్వాల్సి ఉంటుంది. వివిధ గ్రేడుల విలువలు (Points) ను కింది విధంగా మనం గుర్తించుకోవాలి.

| గ్రేడు | గ్రేడు విలువ (నుండి - వరకు) | గ్రేడ్ వివరములు | విలువ |
|---|---|---|---|
| "C" గ్రేడు | 0 నుండి 1 వరకు | (తప్పని సరిగా సహాయం అవసరం) Need Help | 1 |
| "B" గ్రేడు | 1.1.నుండి 2 వరకు | (పర్వాలేదు) Fair | 2 |
| "B+" గ్రేడు | 2.1 నుండి 3 వరకు | (తృప్తికరం) Good | 3 |
| "A" గ్రేడు | 3.1 నుండి 4 వరకు | (ఉన్నత ప్రగతి) Excellent | 4 |
| "A+" గ్రేడు | 4.1 నుండి 5 వరకు | (అత్యున్నత ప్రగతి) Out Standing | 5 |

జవాబులకు పై గ్రేడులను ఇవ్వాలి. అనంతరం గ్రేడుల విలువను వాటికి ఆపాదించాలి. వాటి మొత్తాన్ని ప్రశ్నల సంఖ్యచే భాగించాలి. ఫలితాన్ని బట్టి ఆ విద్యాప్రమాణంలో A+/A/B+/B/C గ్రేడును నిర్ధారించాలి. ఒక ఉదాహరణను యిప్పుడు చూద్దాం.

ఉదాహరణ : వినడం - మాట్లాడం విద్యాప్రమాణం కింద 3 ప్రశ్నలు ఇవ్వబడినవి అనుకుందాం. వాటికి 1, 2, 3వ ప్రశ్నలకు వరుసగా A+, B+, B గ్రేడులు వచ్చాయనుకుందాం.

| క్ర.సం | వచ్చిన గ్రేడు | గ్రేడు విలువ | వి.ప్ర. గ్రేడు |
|---|---|---|---|
| 1 | A+ | 5 | మొత్తం గ్రేడ్ విలువ / ప్రశ్నల సంఖ్య = 10/3 = 3.33 = A గ్రేడు (3.3 అనేది 3.1 నుండి 4 మధ్య గలదు) |
| 2 | B+ | 3 | |
| 3 | B | 2 | |
| | **మొత్తం** | **10** | |

**సబ్జక్టు గ్రేడు :**

- పైన తెలిపిన విధంగా విద్యాప్రమాణాల వారీగా "గ్రేడు"లు లెక్కించి, ప్రగతి పత్రంలో నమోదు చేయాలి. అన్ని విద్యాప్రమాణాల గ్రేడులకు విలువలను ఆపాదించి, మొత్తాన్ని ప్రమాణాల సంఖ్యచే భాగిస్తే "సబ్జక్టు గ్రేడు" వస్తుంది.

**తరగతి గ్రేడు :**

- ఇలాగే అన్ని సబ్జక్టుల గ్రేడులకు విలువలను ఆపాదించి, మొత్తాన్ని సబ్జక్టులచే భాగిస్తే తరగతి గ్రేడు వస్తుంది.

## మొదటి యూనిట్ పరీక్షకు ప్రామాణిక అంశాలు (Blue Print) తెలుగు

| తరగతి | మౌఖికం | రాత | విద్యాప్రమాణం సామర్థ్యం (1) | విద్యాప్రమాణం సామర్థ్యం (2) | విద్యాప్రమాణం సామర్థ్యం (3) | విద్యాప్రమాణం సామర్థ్యం (4) | విద్యాప్రమాణం సామర్థ్యం (5) | విద్యాప్రమాణం సామర్థ్యం (6) | విద్యాప్రమాణం సామర్థ్యం (7) | మొత్తం |
|---|---|---|---|---|---|---|---|---|---|---|
| 1వ | 80% | 20% | అంశం. ప్ర.సం<br>1 - 5 | అంశం. ప్ర.సం<br>1 - 5 | అంశం. ప్ర.సం<br>1 - 5 | అంశం. ప్ర.సం<br>1 - 1 | అంశం. ప్ర.సం<br>- | అంశం. ప్ర.సం<br>- | అంశం. ప్ర.సం<br>- | అంశం. ప్ర.సం<br>4 - 16 |
| 2వ | 70% | 30% | 1 - 5 | 1 - 10 | 1 - 10 | 1 - 3 | - | - | - | 4 - 28 |
| 3వ | 40% | 60% | 1 - 3 | 1- 3 | 2 - 3 | 3- 3 | 1 - 1 | 1 - 1 | 1 - 3 | 10 - 17 |
| 4వ | 40% | 60% | 1 - 3 | 1 - 3 | 2 - 3 | 3 - 3 | 1 - 1 | 1 - 1 | 3 - 3 | 12 - 17 |
| 5వ | 30% | 70% | 1 - 3 | 1 - 3 | 2 - 3 | 3 - 3 | 1 - 1 | 1 - 1 | 3 - 3 | 12 - 17 |
| 6వ | 20% | 80% | 1 - 3 | 1 - 3 | 2 - 3 | 3 - 3 | 1 - 1 | 1 - 1 | 3 - 3 | 12 - 17 |
| 7వ | 20% | 80% | 1 - 3 | 1 - 3 | 2 - 3 | 3 - 3 | 1 - 1 | 1 - 1 | 3 - 3 | 12 - 17 |
| 8వ | 20% | 80% | 1 - 3 | 1 - 3 | 2 - 3 | 3 - 3 | 1 - 1 | 1 - 1 | 3 - 3 | 12 - 17 |

గమనిక : ప్ర.స - ప్రశ్నల సంఖ్య

# సమ్మేటివ్ పరీక్షకు ప్రామాణిక అంశాలు (Blue Print) తెలుగు

| తరగతి | మౌఖికం | రాత | విద్యాప్రమాణం సామర్థ్యం (1) | విద్యాప్రమాణం సామర్థ్యం (2) | విద్యాప్రమాణం సామర్థ్యం (3) | విద్యాప్రమాణం సామర్థ్యం (4) | విద్యాప్రమాణం సామర్థ్యం (5) | విద్యాప్రమాణం సామర్థ్యం (6) | విద్యాప్రమాణం సామర్థ్యం (7) | మొత్తం |
|---|---|---|---|---|---|---|---|---|---|---|
| 1వ | 80% | 20% | అంశం. ప్ర.సం<br>1 - 5 | అంశం. ప్ర.సం<br>3 - 9 | అంశం. ప్ర.సం<br>3 - 9 | అంశం. ప్ర.సం<br>1 - 1 | అంశం. ప్ర.సం<br>- | అంశం. ప్ర.సం<br>- | అంశం. ప్ర.సం<br>- | అంశం. ప్ర.సం<br>8 - 24 |
| 2వ | 70% | 30% | 1 - 5 | 3 - 1 | 3 - 15 | 1 - 1 | - | - | - | 8 - 36 |
| 3వ | 40% | 60% | 1 - 5 | 3 - 9 | 1 - 5/3-3/2 | 3 - 9 | 3 - 3/1 | 3 - 3/1 | 3 - 9 | 17 - 39 |
| 4వ | 40% | 60% | 1 - 5 | 3 - 9 | 1 - 5/3-3/2 | 3 - 9 | 3 - 3/1 | 3 - 3/1 | 3 - 9 | 17 - 39 |
| 5వ | 30% | 70% | 1 - 5 | 3 - 9 | 1 - 5/3-3/2 | 3 - 9 | 3 - 3/1 | 3 - 3/1 | 3 - 9 | 17 - 39 |
| 6వ | 20% | 80% | 1 - 5 | 3 - 9 | 1 - 5/3-3/2 | 3 - 9 | 3 - 3/1 | 3 - 3/1 | 3 - 9 | 19 - 39 |
| 7వ | 20% | 80% | 1 - 5 | 3 - 9 | 1 - 5/3-3/2 | 3 - 9 | 3 - 3/1 | 3 - 3/1 | 3 - 9 | 19 - 39 |
| 8వ | 20% | 80% | 1 - 5 | 3 - 9 | 1 - 5/3-3/2 | 3 - 9 | 3 - 3/1 | 3 - 3/1 | 3 - 9 | 19 - 39 |